COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : జనవరి 31, 2016
విజయవాడ

## ఒక తరగతి ప్రజలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఎస్.పి.పై చర్య తీసుకోవాలి

ఒక తరగతి ప్రజల మనోభావాలు కించేపరిచే విధంగా నెల్లూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ చేసిన వ్యాఖ్యలు నెల్లూరు పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీసాయి. ఎస్పీ చర్యలను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వం ఈ ఘటనపై నిష్పక్ష పాత విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. విచారణ సజావుగా జరగడానికి ఎస్పీని తక్షణం బదిలీ చేయాలి. లాఠీ ఛార్జీలలో గాయపడిన వారికి సానుభూతిని తెలియజేస్తున్నది.

ఉగ్రవాదాన్ని ఎవరూ ప్రోత్సహించకూడదు, తప్పనిసరిగా దాన్ని అదుపు చేయాల్సిందే. ఆ పేరుతో ఒక తరగతి ప్రజల అలవాట్లు, సాంప్రదాయాలను గాయపరిచేలా వ్యాఖ్యానించడం తీవ్ర తప్పిదం. అందునా జిల్లా అత్యున్నత స్థాయి పోలీసు అధికారి అయిన ఎస్.పి అలాంటి వ్యాఖ్యలు చేయడం అంత్యంత దారుణం. గాయపడిన ప్రజల మనోభావాలు సాధారణ స్థితికి వచ్చేందుకు సుహృద్భావ వాతావరణం తక్షణం నెలకొల్పాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి